జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :315 పేజీలు 8 వెల : 5 ఆదివారం 20 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.
ప్రకటనదారులకు విజ్ఞప్తి...



ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధప్రదేశ్ కావాలి

తిరుపతి:: రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్యాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల

మిగతా 2లో

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు
రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు
వైసిపి ఎంపి మిథున్ రెడ్డి వెల్లడి



2లో..

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

2లో..





2లో..

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ సంఘాలు



2లో..

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు
నైతురి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

750 కోట్లతో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి



2లో..



2లో..

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
సిఎం రేవంత్

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం

తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
ఇకనుంచి స్టేట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్
హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు

ప్రజలు ఎప్పుడూ మోసం చేయరు. నా చరిత్రేంటో వారికి తెలుసు. ధీరుడు వెనుదిరగడు.. ఎంత వరకు ఓపిక పట్టాలో తెలుసు. వ్యక్తులు ఎదగకుండా పార్టీ బలపడదు. కార్యకర్తల ఆవేదన అర్థమైంది. వారి రాజకీయ అవసరాలు తీర్చలేనంత నిస్సహాయంగా లేను. నా అనుభవం వాడుకుంటే పార్టీకి ఉపయోగపడుతుంది. పదవులే పరమావధిగా భావించేవాడిని కాదు. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి అంకితభావంతో పనిచేస్తా. ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు.



2లో..

రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు ఉంటాయని.. వాటిని తట్టుకున్నాం. నాకు స్ట్రయిట్ ఫైట్ తప్ప స్ట్రీట్ ఫైట్ రాదు. కడుపులో కత్తులు పెట్టుకుని రాజకీయం చేయడం మాకు చేతకాదు. పైకి ఒక మాట.. లోపల మరో మాట మాట్లాడటం తెలియదు. శత్రువుతో నేరుగా కొట్లాడతా. స్వరాష్ట్రం కోసం ఉద్యమం చేసిన చరిత్ర నాది. నాపై గతంలో కేసీఆర్.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారు. రాజకీయాల్లో అబద్ధాల పునాదులపై కొందరు బతుకుతున్నారు. నిజాయతీగా పార్టీ కోసం కష్టపడటం తప్ప నాకు మరొకటి తెలియదు. కాలం చాలా గొప్పది.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా



హైదరాబాద్: హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా
మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజూరాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్
కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

హైదరాబాద్: పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు-చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ
రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు
నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ
విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్
హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# స్వర్ణాంధప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధప్రదేశ్ కావాలి



ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్
వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు-నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

## 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

హనుమకొండ: ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం
కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం




హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో
ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన
భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురా కూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

న్యూఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం
ప్రమాదానికి గురి
కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

న్యూఢిల్లీ: ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నోటి మాటలతో ప్రకటనలు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో మీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదోరకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని ప్రకటనలు తీసుకుంటున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదేనన్నారు. మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఉరి తీసే సమయం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు

**ఉదయం న్యూస్ వనపర్తి**

రేవంత్ చావు భాష చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారుపాలమూరును వలసల పాలు చేసిందే దశాబ్దాల కాంగ్రెస్ పాలనగత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో వలసల జిల్లాకే ఉపాధి కోసం వలసలు వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది .. 19 నెలల కాంగ్రెస్ పాలనలో పాలమూరు నుండి తిరిగి వలసలు మొదలయ్యాయి 2014 వరకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద నీళ్లు అందింది 13 వేల ఎకరాలకు మాత్రమేకాంగ్రెస్ అంటే పెండింగ్ .. కేసీఆర్ అంటే రన్నింగ్ .. భీమా , నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్ సాగర్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించింది కేసీఆర్ జూరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదికల్వకుర్తి ఎత్తిపోతల కింద దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది90 శాతం పూర్తయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను 19 నెలలుగా పడావు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తయిన టెండర్లను రద్దు చేసి వందల కోట్ల అదనపు భారం మోపుతున్న పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదికాంగ్రెస్ నిర్లక్ష్యం మూలంగా వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే దానిని పట్టించుకున్న



పాపాన పోలేదుపాలమూరు బిడ్డను చెప్పుకుంటున్న రేవంత్ గత 19 నెలలలో తట్టెడు మన్ను ఎత్తిన పాపాన పోలేదు .. ఒక్కసారి కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనుల మీద సమీక్ష చేయలేదు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తన మామ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టుకున్నందుకయినా దాని పనులు వేగవంతం అవుతాయి అని అనుకున్నాం .. పేరు పెట్టి ఏడు నెలలు కావస్తున్నా పనుల్లో పురోగతి లేదురేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి .. కాళ్లు తంగెళ్లు దాటడం లేదురేవంత్ నాయకత్వంలో పాలమూరుకు మేలు జరగడం సంగతి తర్వాత .. కీడు చేయకుంటే అదే పదివేలు మే నెలలో కృష్ణా నదికి వరద మొదలైనా కల్వకుర్తి ఎత్తిపోతల మోటార్లు ఆన్ చేయకుండా 45 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కించింది నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ పాటికి సగం చెరువులు, కుంటలు నిండేవి కేసీఆర్ గురించి, ఆయన కుటుంబం గురించి రేవంత్ అనుచిత వ్యాఖ్యలు గర్హనీయంరాజకీయాల్లో హత్యలుండవ్ ..

ఆత్మహత్యలే ఉంటాయి అభివృద్ధి చేసేందుకు వచ్చిన బంగారం లాంటి అవకాశాన్ని రేవంత్ రెడ్డి తన చర్యలను వ్యతిరేకించిన వారి మీద పగ తీర్చుకునేందుకు ఉపయోగించుకుం టున్నాడు రాజకీయాల్లో ఎందరో నియంతలు నేలకూలారు .. వారి సరసన భవిష్యత్తులో రేవంత్ చేరడం ఖాయంప్రభుత్వ అధికారిక సభలను రాజకీయ సభలుగా మార్చి ప్రతిపక్ష నేత మీద చావు భాష ప్రయోగిస్తున్న ఏకైక సీఎం రేవంత్ పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# ప్రాజెక్టులు పూర్తి చేయడం ప్రభుత్వ పరమావధి

**రాయచోటి, జూలై 19: (ఉదయం ప్రతినిధి )**

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడమే తమ ప్రభుత్వ పరమావదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితెలిపారు. శనివారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండ మండలంలోని మంత్రి స్వగ్రామమైన బోడి రెడ్డి గారి పల్లెలో విలేకరులతో మాట్లాడారు . వైకాపాది కేవలం పబ్లిసిటీ మాత్రమేనని ఇతరులను విమర్శలు చేయడం ఆరోపించడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు.చంద్రబాబు చేతలకు, జగన్ మాటలు మాటలకు చాలా తేడా ఉంది.చంద్రబాబు అంటే ప్రణాళికతో, బడ్జెట్తో క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించే ఉద్యమం నేత..జగన్ అంటే అభివృద్ధి పేరుతో అప్పుల బాట చూపించే భూతం.రాయలసీమ రైతన్నకు నీళ్లు ఇవ్వడం అనేది ఫోటోకి ఫోజు ఇవ్వడం కాదు. అది దృఢ సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులను సక్రమంగా నడిపే నాయకత్వం కావాలి.వాస్తవాలు చెబితే, గతంలో హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు స్థాయిని తీసుకొచ్చిన నాయకుడు చంద్రబాబే. 1998లో తాగునీటి ప్రాజెక్టుగా రూపురేఖలు ఇచ్చినా, వ్యూహపరంగా సీమకు పునాది వేసింది టీడీపీ ప్రభుత్వమే.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్ చెప్పే 40 వేల కోట్ల ప్రాజెక్టులేమైనా మట్టిపనుల మధ్యే ఉన్నాయనుకున్నారా.రాష్ట్రం అప్పుల లోతుల్లో కొట్టుమిట్టాడుతుంటే, రాయలసీమలో నేరుగా సాగునీటికి ఉపయోగపడే ఒక్క అర్థవంతమైన ప్రాజెక్ట్ను కూడా పూర్తి చేయలేదుహంద్రీనీవా వర్కులు నిలిచిపోయాయి, కాలువలు చీలిపోయాయి.పోలవరానికి నీరు పట్టే ముందు.. బ్యాలెన్స్ వర్క్ ఎక్కడో మాయం అయ్యాయి.వైసీపీ హయాంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నెలల తరబడి పనులు నిలిచిపోయినదే నిజం.వైసీపీ హయాంలో ప్రాజెక్టులు పూర్తి చేయకుండా,



మల్టీ మీడియా గిమిక్కులు ప్రజలపై ప్రయోగించారుజగన్ హయాంలో పబ్లిసిటీ ఎక్కువ %-% పనితీరు తక్కువ.కర్నూలు నుంచి హైకోర్టును తరలించడమే అసలైన ద్రోహం.కడప, అనంతపురం మెడికల్ కాలేజీల పనులు ఆపడం నిజం కదా..?అమరావతిని "రాళ్ల నగరం" అంటూనే, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని వైసిపి నేతలు అడ్డుకుంటున్నారు.జగన్ ఒకటి గుర్తు పెట్టుకోవాలి ప్రజలు తప్పు మర్చిపోతారు కానీ ద్రోహాన్ని క్షమించరు! అందుకే ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇప్పటికైనా వైసీపీ నేతలు మేలుకోండి.సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపునివ్వండి-.పాత ప్రభుత్వాల పనులకు మీ పేరు వేసుకునే తంతు మానండిహంద్రీనీవా పేరు చెప్పాలంటే ు నిజంగా ఆ ప్రాజెక్టుపై కనీస గౌరవం ఉండాలిప్రజలు చూసేది ఫొటోలో నీటి స్రవంతి కాదు, పొలాల్లో పచ్చటి పంటని. వివరించారులిబోనాల సందర్భంగా మంత్రి మండిపల్లి కుటుంబ సభ్యులు ఇచ్చే విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇచ్చే విందు కార్యక్రమం కోసం స్థలమును పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పి వంటలు చేసేందుకు మరియు వచ్చే నాయకులకు వాహనాలు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు..మండలంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి స్వగ్రామం నందు నూతనంగా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ షఫీ నాయక్ మంత్రివర్యులను కలిసి చైర్మన్ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే దుశ్శాలవాతో గజమాలతో ఘనంగా సన్మానించారు.సర్వం సిద్ధం.. రేపటి విందు కార్యక్రమం పనులను దగ్గరుండి పరిశీలిస్తున్న మంత్రి మండిపల్లిఆదివారం రోజు చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఇచ్చే విందు కార్యక్రమం కోసం అన్ని పనులను దగ్గరుండి పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పి వంటలు దగ్గర ఎక్కడ రాజీ పడకూడదని తెలిపారుచిన్నమండెం మండలంలోని పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో లిరాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలితన స్వగృహంలో రాయచోటి పట్టణంలో గల శివ బిఎస్సి నర్సింగ్ కాలేజీ లో జరిగే ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని విద్యార్థులు మంత్రిగారిని కోరారు.. ఈ సందర్భంగా వారు మంత్రివర్యులు దుశ్శాలువ పూలబొకేతోచిన్నమండెం మండలంలోని పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు వారింట ఇలవేల్పు శ్రీ శ్రీ విరుపాక్షమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.. తరువాత వారిచ్చే విందులో భాగంగా వంటల కార్యక్రమాలను దగ్గరుండి పరిశీలించిన మంత్రివర్యులు. ఘనంగా సన్మానించారు.

మంత్రికి సమస్యలు వివరించుకుంటున్న మహిళలు

# ప్రాజెక్టులు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వానికి సాధ్యం

**డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణరెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడమే తమ ప్రభుత్వ పరమావదని డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు వైకాపాది కేవలం పబ్లిసిటీ మాత్రమేనని ఇతరులను విమర్శలు చేయడం ఆరోపించడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు.చంద్రబాబు చేతలకు, జగన్ మాటలకు చాలా తేడా ఉంది.చంద్రబాబు అంటే ప్రణాళికతో, బడ్జెట్తో క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించే ఉద్యమం నేత..జగన్ అంటే అభివృద్ధి పేరుతో అప్పుల బాట చూపించే భూతం.రాయలసీమ రైతన్నకు నీళ్లు ఇవ్వడం అనేది ఫోటోకి ఫోజు ఇవ్వడం కాదు. అది దృఢ సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టులను సక్రమంగా నడిపే నాయకత్వం కావాలి.వాస్తవాలు చెబితే, గతంలో హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు స్థాయిని తీసుకొచ్చిన నాయకుడు చంద్రబాబే.

1998లో తాగునీటి ప్రాజెక్టుగా రూపురేఖలు ఇచ్చినా, వ్యూహపరంగా సీమకు పునాది వేసింది టీడీపీ ప్రభుత్వమే.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్ చెప్పే 40 వేల కోట్ల ప్రాజెక్టులేమైనా మట్టిపనుల మధ్యే ఉన్నాయనుకున్నారా.రాష్ట్రం అప్పుల లోతుల్లో కొట్టుమిట్టాడుతుంటే, రాయలసీమలో నేరుగా సాగునీటికి ఉపయోగపడే ఒక్క అర్థవంతమైన ప్రాజెక్ట్ను కూడా పూర్తి చేయలేదు హంద్రీనీవా వర్కులు నిలిచిపోయాయి, కాలువలు చీలిపోయాయి. పోలవరా నికి నీరు పట్టే ముందు.. బ్యాలెన్స్ వర్క్ ఎక్కడో మాయం అయ్యాయి.వైసీపీ హయాంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నెలల తరబడి పనులు నిలిచిపోయినదే నిజం.వైసీపీ హయాంలో



ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, మల్టీ మీడియా గిమిక్కులు ప్రజలపై ప్రయోగించారుజగన్ హయాంలో పబ్లిసిటీ ఎక్కువ %-% పనితీరు తక్కువ.కర్నూలు నుంచి హైకోర్టును తరలించడమే అసలైన ద్రోహం.కడప, అనంతపురం మెడికల్ కాలేజీల పనులు ఆపడం నిజం కదా..?అమరావతిని "రాళ్ల నగరం" అంటూనే, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని వైసిపి నేతలు అడ్డుకుంటున్నారు.జగన్ ఒకటి గుర్తు పెట్టుకోవాలి ప్రజలు తప్పు మర్చిపోతారు కానీ ద్రోహాన్ని క్షమించరు! అందుకే ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇప్పటికైనా వైసీపీ నేతలు మేలుకోండి.సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపునివ్వండి-.పాత ప్రభుత్వాల పనులకు మీ పేరు వేసుకునే తంతు మానండి హంద్రీనీవా పేరు చెప్పాలంటే ు నిజంగా ఆ ప్రాజెక్టుపై కనీస గౌరవం ఉండాలిప్రజలు చూసేది ఫొటోలో నీటి స్రవంతి కాదు, పొలాల్లో పచ్చటి పంటని. వివరించారు

# స్వచ్ఛ ఆంధ్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన కళాశాల ప్రిన్సిపల్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని "బద్వేలు ఎస్ కే పి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బసవయ్య కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన మానవులకు జంతువులకు భూమి మీద అనేక జీవరాశులకు వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అనంతరం విద్యార్థులచే ప్లాస్టిక్ నివారణ గురించి ప్రతిజ్ఞ చేయించారు ఈ సమావేశంలో ఫిజిక్స్ లెక్చరర్ సుబ్బారావు కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాసులు జువాలజీ లెక్చరర్ సుకన్య మ్యాథమెటిక్స్ లెక్చరర్ భాగ్యలక్ష్మి తెలుగు లెక్చరర్ అనిత కళాశాల పిడి ఓబుల్ రెడ్డి పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు



# ముడమాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర.. కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని బుడమాల గ్రామంలో వక్తలు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను పూర్తిగా నిరోధించాలని దానివల్ల అనేక ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు కనుక ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను వాడకుండా నిరోధించడంతోపాటు తమ తమ ఇళ్ళతోపాటు గ్రామాలలో వీధులను సైతం శుభ్రంగా ఉంచుకోవాలి వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో ముడుమాల సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ మరియు సచివాలయ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి గారిని పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శ్రీ వరదరాజులు రెడ్డి గారు ఇటీవల స్టార్ హాస్పిటల్ నందు గుండెకు బై పాస్ సర్జరీ చేయించుకొని, చికిత్స అనంతరం హైదరాబాద్ నందు తన నివాసంలో విశ్రాంతి పొందుతుండగా ఇవాళ వారి ఇంటికి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ వెళ్లి పరామర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దాయన వరదరాజుల రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ . ఈ కార్యక్రమంలో చేపాడు మండలం మాజీ ఎంపీపీ గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చీపాడు లో భార్యను హత్య చేసి స్టేషన్‌లో లొంగిపోయిన భర్త. .

## అక్రమ సంబంధమేహత్యకు కారణమని ...అనుమానం

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



తను కట్టుకున్న భార్య సుజాతను హత్య చేసి పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన భర్త గోపాల్ ఈ హత్య కు ప్రధాన కారణం ప్రధానంగా వినిపిస్తున్న అంశం అక్రమ సంబంధమే కొంపముంచింది హత్యకు దారి తీసింది . ఎట్టకేలకు అటవీ ప్రాంతంలో ఉన్న సుజాత మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు .వివరాల్లోకి వెళితే చాపాడు మండలం పెద్దచియ్యపాడు గ్రామంలో భార్యను భర్త హత్య చేయడం సంచలనంగా మారింది భర్త వృత్తిరీత్యా ఒక ప్రైవేట్ బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నారు. గతంలో వీరిద్దరి మధ్య అనేకసార్లు చిన్నపాటి గొడవలు జరిగాయని అక్రమ సంబంధం పెట్టుకోవద్దని ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో తన భార్యను హత్య చేసినట్లు స్వయంగా భర్త స్టేషన్లో వెల్లడి చేయడం జరిగింది రెండు రోజుల క్రితం తన భార్యను హత్య చేసి ఆ శవాన్ని తీసుకెళ్లి వనిపెంట అటవీ ప్రాంతంలో వేసినట్లు భర్త గోపాల పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. మండల పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహం కోసం బ్రహ్మంగారిమఠం ముదిరెడ్డి పల్లె అడవి ప్రాంతంలో సుజాత శవం లభ్యమైనట్లు తెలుస్తోంది శవం లభ్యమైన ప్రాంతాన్ని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ సందర్శించారు ఈ కార్యక్రమంలో చాపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ తో పాటు ఆ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఎట్టకేలకు హత్యకాబడిన సుజాతశవాన్ని గుర్తించినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తుంది.

# మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణంలో మార్నింగ్ వాక్ లో భాగంగా వనపర్తి పట్టణం 15 వ వార్డు లో వార్డు అధ్యక్షులు రఘు యాదవ్, వార్డ్ ఇంచార్జి మాజీ మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ మరియు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ పర్యవేక్షణలో వార్డ్ లో ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకొని మరియు వార్డ్ లో సీ సీ రోడ్ , విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ లు మరియు తదితర సమస్యలు గురించి తెలుసుకొని ఆ యొక్క సమస్యలని ఎమ్మెల్యే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో %RTA% మెంబర్ మహమ్మద్ జహంగీర్, 16వ వార్డ్ ఇంచార్జి ఆవుల రాజేష్, 17వ వార్డ్ ఇంచార్జి ఎండీ ముఖీద్, వనపర్తి పట్టణ %SC% సెల్ అధ్యక్షులు గంధం కృష్ణబాబు, 1వ వార్డ్ ఇంచార్జ్ చుక్క రాజు, 2వ వార్డ్ ఇంచార్జి రంజిత్ కుమార్ NSUI జిల్లా నాయకులు శ్రీకాంత్ మరియు, 15,16,17,వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు చెట్లు నాటుతారు ఇంకొక వైపు చెట్టు నరుకుతారా?

**ఉదయం న్యూస్ వనపర్తి**



అధికారం ఉంటే చట్టాలు పనిచేయవా? వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్..వనపర్తి నడిబొడ్డున వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు 40 సంవత్సరాలుగా పెంచిన చెట్టును పర్మిషన్ లేకుండా తొలగించడం నేరం కాదా? రోజు వన మహోత్సవం అంటూ తిరుగుతూ వన మహోత్సవం పేరుతో చెట్లు నాటుతున్న నాయకులకు, అధికారులకు ఏ శిక్ష వేయాలో ఎమ్మెల్యే గారు కలెక్టర్ గారు ఆలోచించండి. వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు ఇంతకుముందు ఎంత రోడ్డు ఉందో తెలవదా? అక్కడ అదే రోడ్ సరిపోతుందని కాలనీవాసులు చెప్తున్నారు. పచ్చని చెట్లు కూలుస్తూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న నాయకులకు,అధికారులకు, కాంట్రాక్టర్లకు శిక్షలు లేవా? మామూలు ప్రజానీకం చెట్ల కొమ్మలు తీస్తే వారిపై అటవీశాఖ అధికారులు కేసులు పెడుతూ ఉంటారు మరి అవి వీరికి వేయరా?అలాగే అప్పాయిపల్లి రోడ్ లో మాజీ జడ్పీ చైర్మన్ ఇంటి ముందు రోడ్ పక్కన చెట్లను కరెంట్ వైర్ల క్రింద ఉన్నాయి అనే నెపం తో చెట్లు అన్ని కొట్టివేశారు. హరితహారం, వనమహోత్సవం పేరుతో కోట్లు పెట్టి వైర్ల క్రింద చెట్లు నాటుతారు మళ్ళీ మీరే కొట్టివేస్తారు ఇది ఎక్కటి అన్యాయం అంటూ ప్రశ్నించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం

## ఈనెల 23న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణలో ఈ నెల 23న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని భావిస్తోంది. అయితే ఆర్డినెన్స్ జారీ కాకపోతేను హస్తం పార్టీ తానే ముందుగా బీసీ లకు 42 శాతం సీట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## టీటీడీలో పనిచేస్తున్న నలుగురు అన్యమత ఉద్యోగులు సస్పెండ్

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ( క్వాలిటీ కంట్రోల్),
ఎస్. రోసి, స్టాఫ్ నర్స్, బర్డ్ ఆసుపత్రి,
ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ , బర్డ్ ఆసుపత్రి, డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీ లలో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలు ,వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిని సస్పెండ్ చేయడం జరిగిందని టీటీడీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సదరు ఆరోపణల నేపథ్యంలో టీటీడీ ఉద్యోగులు పనిచేస్తూ సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ భాధ్యతా రహితంగా వ్యవహరించడం జరిగింది .ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని టీటీడీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

## మేడిపల్లి లో కల్తీ పాల తయారీ కేంద్రంపై దాడి పై దాడి?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం**



హైదరాబాద్ మేడిపల్లి పరిధిలోని పర్వతాపూర్‌లో కల్తీపాల తయారీ స్థావరంపై ఎస్‌వోటీ పోలీసులు దాడి చేశారు. హైడ్రోజన్ పెరాక్సైడ్,గ్యాన్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్‌తో కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. 110 లీటర్ల కల్తీ పాలు,1.1 లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్,19 గ్యాన్‌స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. కల్తీపాలు తయారు చేస్తున్న గంగలపూడి మురళీకృష్ణారెడ్డిని అరెస్ట్ చేసినట్టు ఎస్‌వోటీ పోలీసులు తెలిపారు.

## జాతీయ రహదారుల పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేయాలి.

### సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




జాతీయ రహదారులు ఎన్హెచ్67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవే లలో అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులను నిధుల నుంచి తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ......బ్రహ్మంగారి మఠం మండలంలోని జాతీయ రహదారులు అయిన ఎన్హెచ్67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవే లకు రేఖలకుంట, మల్లెపల్లి, ముడమల గ్రామపంచాయతీ లలోని రెవెన్యూ భూముల కేటాయింపులో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయని దీనిపైన అనేకసార్లు రెవెన్యూ అధికారులకు జిల్లా అధికారులకు వివిధ పత్రికల రూపంలో తెలియజేసిన కూడా ఫలితం లేదని ఆయన ఆరోపించారు. జాతీయ రహదారి ఎన్ హెచ్ 67 లో ప్రభుత్వ ట్యాంకును రహదారిలో పనుల్లో తొలగిస్తే అందుకు సంబంధించిన నష్టపరిహారంను వ్యక్తుల ఖాతాల్లోకి జమ చేయించడం మరియు బస్సు సెంటర్ తొలగించి ఆ డబ్బులను కూడా ప్రైవేటు వ్యక్తులకు జమ చూపించడం అదేవిధంగా టి రామాపురంలోని వీఆర్ఏ సంస్థకు సంబంధించిన ప్రథమ చికిత్స కేంద్రం డబ్బులను సైతం ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లో వేపించడంలో రేఖలకుంటకు సంబంధించిన రెవెన్యూ అధికారులు ప్రముఖ పాత్ర పోషించారని అదేవిధంగా నివాసమున్న ఇళ్లకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో కూడా అధికారులు చేతివాటం ప్రదర్శించారని ఆయన ఆరోపించారు. జాతీయ రహదారికి సంబంధం లేని సర్వే నెంబర్లను కూడా రహదారులలో జాతీయ రహదారిలో కోల్పోయినట్లు నష్టపరిహారం ఇప్పించన ఘనత భీమటం రెవెన్యూ అధికారులకు చెందుతుందని అదేవిధంగా ముడమాల గ్రామపంచాయతీలోని జాతీయ రహదారి భూముల్లో దాదాపు 20 మంది లబ్ధిదారుల నష్టపరిహారాన్ని కేవలం ఒక వ్యక్తికే వేపించినట్లు ఆరోపణలు ఉన్నాయని రేకలకుంట, మల్లెపల్లె, ముడమాల గ్రామపంచాయతీలకు చెందిన వీఆర్వోలు సర్వేయర్లు ప్రముఖ పాత్ర పోషించారని ఆయన ఆరోపించారు. రి ఎస్టిమేషన్ డబ్బులు విడుదల చేసినా కూడా దానిని లబ్ధిదారులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా అధికారులు ఈ భూములపై విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ నాగేంద్ర ప్రదీప్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై న్యాయ సలహా కోరిన గవర్నర్!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ న్యాయ సలహా కోరినట్టు సమాచారం.
స్థానిక సంస్థల్లో బీసీ లకు రిజర్వేషన్,ను ప్రస్తుతం ఉన్న 29% నుండి 42%కి పెంచే లక్ష్యంతో బిసి రిజర్వేషన్ బిల్లును రూపొందించగా, మార్చి 17న అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం ఈ బిల్లును చట్టం చేసేందుకు పార్లమెంటుకు పంపగా అక్కడ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన క్రమంలో ఈ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చేందుకు సిద్ధం అయింది. బీసీ రిజర్వేషన్ బిల్లును ఇప్పటికే గవర్నర్ కు పంపినప్పటికీ, ఆయన ఇంకా ఆమోదం తెలపలేదు. దీనిపై గవర్నర్ న్యాయ సలహా కోరారు. ఈ క్రమంలో ఈ ఆర్డినెన్స్ ఆమోదానికి మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.
ఈ బిల్లు రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు నిర్దేశించిన 50% పరిమితిని దాటి 67%కి తీసుకెళ్తుంది. దీనిలో బీసీ లకు 42%, ఎస్సీ లకు 18%, ఎస్టి లకు 10% రిజర్వేషన్‌లు ఉన్నాయి. 50% రిజర్వేషన్ పరిమితిని దాటడం వల్ల కలిగే న్యాయ సమస్యలను గవర్నర్ పరిశీలిస్తున్నారు. అయితే గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గవర్నర్లు బిల్లులను ఒక నెలలోపు ఆమోదించాలి లేదా తిరిగి శాసనసభకు పంపాలని ఆదేశించిన నేపథ్యంలో, గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ బిల్లును రాష్ట్రపతికి పంపితే, తెలంగాణ నుండి రాష్ట్రపతి భవన్‌లో పెండింగ్‌లో ఉన్న మూడవ బిల్లుగా ఇది మారుతుంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42% రిజర్వేషన్ అమలవుతుంది.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

### భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ . నాగసుబ్బారెడ్డి, పి.శ్రీరాములు.

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



జూలై 22 ,23 ,24 తేదీలలో జరిగే వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ లో జరిగే సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి పి శ్రీరాములు పిలుపునిచ్చారు. శనివారం
సిపిఐ మైదుకూరు నియోజకవర్గ కార్యవర్గ సమావేశం కడప రోడ్డు నందుగల ఆకుల కాంప్లెక్స్లో ఏ. వి. శివ రామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, శ్రీరాములు మాట్లాడుతూ సిపిఐ 25వ వైయస్సార్ కడప జిల్లా మహాసభలు జూలై 22, 23, 24 తేదీలలో బద్వేల్ పట్టణంలో జరుగుచున్నాయని, 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు గొప్ప బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు ప్రధాన వక్తలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, జి. ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి హాజరవుతున్నారని జిల్లా నలుమూలల నుండి వేలాది మంది తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని, రెండు రోజులు పాటు జరుగు ప్రతినిధుల మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధిపై చర్చించనున్నట్లు, అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలపైన, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేకత విధానాలపైన భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ఈ మహాసభలో చేయనున్నట్లు కావున ఈ జిల్లా మహాసభలను కడప జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సహాయ కార్యదర్శి ఎస్. షా వల్లి, మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, బి. పీరయ్య, కె. రామాంజనేయులు, ఎస్. బాలసుబ్బయ్య, గుడిపాడు రవి, పి. పవన్, కె. జయరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి చొక్కారావు జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇతర ముఖ్య నేతలు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం**



చొక్కా రావు జయంతి సందర్భంగా వారితో ఉన్న స్మృతులను గుర్తుకు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చొక్కారావు చిరస్మరణీయంజిల్లా పరిషత్ చైర్మన్ గా రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన నేత.నీతికి నిజాయితీకి మారుపేరు గా చొక్కరావు జిల్లా రాజకీయాల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి
1957 ప్రాంతంలో రవాణా శాఖ మంత్రి అయితే నేను వారి శిష్యుడిగా రాజకీయాల్లో ఇప్పుడు రవాణా శాఖ మంత్రి గా వ్యవహరిస్తున్న.
ఎల్ఎం డి, లో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో అక్కడ ఉన్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ కి వారి పేరు పెట్టుకోవడం జరిగిందిరాజకీయాల్లో ఒక నితిబద్దత కలిగిన చొక్కారావు ఉన్నారు. వారి దగ్గర రాజకీయం నేర్చుకోవడం గర్వంగా భావిస్తున్నాంఈనాటి యువత చొక్కా రావు లాంటి రాజకీయ నాయకుల చరిత్ర తెలుసుకొని ప్రజా సమస్యల పై ఏవిధంగా లీనమై నాయకులుగా ఎదగాలి వారి జీవిత చరిత్ర చూస్తే అర్థం అవుతుంది.రాజకీయాలు ఆర్భాటానికి పరిమితమైన పరిస్థితి ఉందిత్వరగా ఉన్నత పదవులకు వెళ్లాలని రాజకీయాలు జరుగుతున్నాయి.కానీ దీర్ఘకాలిక రాజకీయాలు చేయాలంటే చొక్కా రావు చూసి నేర్చుకోవాలి.నేటి యువత కు వారి ఆశీర్వాదం వారి ఆలోచన విధానం ఉండాలి.

## బి.సి ఎం.ఎల్.ఏ లను అవమానించిన రేవంత్ రెడ్డి క్షేమాపణ చెప్పాలి



**ఉదయం న్యూస్ వనపర్తి**

. బట్టలు ఉతికేవాళ్ళు,చేపలు పట్టే వాళ్ళు అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడడం అహంకారమా...అహంభావమా...
కె.సి.ఆర్ మీద విషం కక్కడానికి ఇన్ని కోట్ల ఖర్చు ఇంత హంగామానా.
రేవంత్ పర్యటనవల్ల ఉమ్మడి జిల్లాకు ఒరిగింది ఏమి లేదు.
రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నిరంజన్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదు. గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు. నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు 12వార్డ్(రాజానగరం)లో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో మాజీ ఎం.పి.టి.సి. విజయలక్ష్మి స్వగృహంలో జరిగింది.
ఇట్టి సమావేశంలో గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ కలసి మాట్లాడారు. రేవంత్ రెడ్డి పర్యటన కేవలం కె.సి.ఆర్ ని,జిల్లా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని విమర్శించడం తప్ప జిల్లాకు ఒక్క అభివృద్ధి పథకం మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.కె.సి.ఆర్ హయాములో కల్వకుర్తి,నెట్టెంపాడు,భీమా,కోయిల్ సాగర్ పెండింగ్ పనులు పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు నిరందించిన ఘనత కె.సి.ఆర్ ది మాజీ మంత్రినిరంజన్ రెడ్డి ది అని 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 10శాతం పూర్తి చేయలేని సి. ఎంకి మా నాయకులను విమర్శించే నైతిక హక్కు ఎక్కడిది అని ప్రశ్నించారు.కేవలం 25వేల కోట్లు కేటాయించలేని ముఖ్యమంత్రి,జిల్లా నేతలు ఉత్సవిగ్రహాలుగా మిగిలిపోయారని అన్నారు. నిండు సభలో బి.సి మంత్రి వాకిటి.శ్రీహరిని చేపలు పట్టుకునే వ్యక్తిని మంత్రిని చేసాను అని బట్టలు ఉతికే శంకర్ ను ఏం.ఎల్.ఏ చేశానని మాట్లాడం సి.ఏం అహంకారానికి ,అహంభావానికి నిదర్శనం అని వెంటనే బి.సి బిడ్డలకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు 10ఏండ్లు సుపరిపాలన అందించిన మా నాయకుడు కే.సి.ఆర్ ని తూలనాడడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారని ఇకనైనా సి.ఏం.భాషతీరు మార్చుకోవాలని హితవు పలికారు. నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించారని,చెరువుల పునరుద్ధరణ చేశారని,రోడ్ల విస్తరణ , ఐ.టి హబ్,అనేక విద్యాలయాలు స్థాపించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్ మాట్లాడుతూ సి.ఎం అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారు అని రైతు భరోసా,రుణ మాఫీ 40శాతం కూడా ఇవ్వకుండా పూర్తి చేశామని అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000,నిరుద్యోగులకు భృతి, విద్యార్థినులకు స్కూటీలు,తులం బంగారం వంటి హామీలు అమలు చేసిన తర్వాత ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది అని అన్నారు. ఈ సమావేశములో గ్రామ పార్టీ అధ్యక్షులు స్టార్.ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్,స్టార్.రహీమ్, మురళిసాగర్,డాక్టర్.డ్యానియల్,సతీష్,బాలరాజు, నందిమల్ల. సుబ్బు ,మునికుమార్, ఏ.కె.పాషా,రామకృష్ణ, అనపటి. రాము,గ్రామ నాయకులు బుచ్చిబాబు ,కుమ్మరి సత్యన్న, చంద్రయ్య, వెంకటేష్, రంజిత్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి నందు "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర " కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ సెక్రటరీ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి మండల ఉపాధ్యక్షుడు మరియు మార్కెట్ యార్డు డైరెక్టర్ శీలం వనజ భర్త శీలం నరసింహ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్లాస్టిక్ వాడకం వలన జరుగు ప్రమాదాల పై తగు సూచనలు ఇస్తూ ప్లాస్టిక్ ను పూర్తిగా
నిషేధించాలని ప్రతిజ్ఞ అందరి చేత ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**ఆళ్ళగడ్డ తాలూకా:- శిరివెళ్ళ మండలం**

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, ఈరోజు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని పడకండ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ మరియు శిరివెళ్ళ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మంత్రి కి ఘన స్వాగతం పలికారు. శ్రీకాంత్ రెడ్డి మంత్రి నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలమాల వేసి సన్మానించారు. అనంతరం, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాస మస్యలు, మరియు ప్రభుత్వ పథకాల అమలుపై అఖిలప్రియ మరియు శ్రీకాంత్ రెడ్డి మంత్రితో సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ళ మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఉపాధ్యాయులు, ఫోన్లు, మీడియా 10% మాత్రమే కారకులు!





## 90% కారకులు తల్లిదండ్రులే..!

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

పిల్లల్ని గారాబం మరీ 'శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది..పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢనమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమనే వారిని చాలా వరకు బద్దకస్తుల్ని చేస్తుంది, వారిని నాశనం చేస్తున్నారు. ఇప్పటి తరం 70% పిల్లలు..తల్లిదండ్రుల కారు, బండి తుడవమంటే తుడవరు. మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.

లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు. కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటల లోపు పడుకుని, ఉదయం ఆరు లేదా ఏడు గంటల లోపు నిద్ర లేవమంటే లేవరు. గట్టిగా మాట్లాడితే ఎదురుతిరగబడి సమాధానం చెబుతారు.తిడితే వస్తువులను విసిరి కొడతారు.. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్ లు, నూడుల్స్ ప్యాకెట్లు, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు.ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి.అతిథులు వస్తే కనీసం గ్లాసుడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచన లేని అమ్మాయిలు కూడా ఉన్నారు.20 సంవత్సరాలు దాటిన చాలామంది ఆడపిల్లలకు వంట కూడా చేయడం రావటం లేదు.

బట్టలు పద్ధతిగా ఉండాలి అంటే ఎక్కడలేని కోపం వీరికి.. కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింతపోకడలు. వారిస్తే వెర్రి పనులు..మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు,కానీ కారణం మనమే..

ఎందుకంటే మనకు అహం, పరువు, ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి..చూసేవాళ్లకు మనం మంచి హోదాలో ఉండాలి, రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు.వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది..కష్టం గురించి తెలిసేలా పెంచండి కష్టం డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే.. వారికి జీవితం విలువ తెలియదు..

ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వల్లే.. కొందరు యువత 15 ఏళ్లకే సిగరేట్స్, మందు, బెట్టింగ్, దొంగతనాలు, డ్రగ్స్, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.

మరికొంతమంది సోమరిపోతుల్లా తయారు అవుతున్నారు.అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు..ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లిదండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు..

భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు.మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం.

కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.కాలేజీ పిల్లలు అయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫెన్, లంచ్ చిన్న బాక్సు రైస్.చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు. గర్భవతులు అయిన తరువాత వారి బాధలు వర్ణనా తీతం!టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారు. అంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి.

అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు. 3వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు..!5వ తరగతి వారికి అల్సర్, బీపీ లు.. 10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చేస్తున్నాయి..వీటన్నికి కారణం మనం మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచకపోవడమే..!

అందుకే తల్లిదండ్రులు మారాలి.'

రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నాం...?

ఒక్కసారి ఆలోచన చేయండి...

సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి...?

కేవలం గుడికి వెళ్లి%ొా%పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము, అది మాత్రమే కాదు సాంప్రదాయం అంటే.. అలా అనుకోవడం కొంత పొరపాటు.

పిల్లలకు..

బాధ్యత,
మర్యాద,
గౌరవం,
కష్టం,
నష్టం,
ఓర్పు,
సహనం,
దాతృత్వం,
ప్రేమ,
అనురాగం,
సహాయం,
సహకారం,
నాయకత్వం,
మానసిక ధృఢత్వం,
కుటుంబ బంధాలు,
అనుబంధాలు,
దైవ భక్తి,
దేశ భక్తి,

ఈ భావనలు%ొా%సంప్రదాయాలు అంటే..!

కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి..చేయండి... చేపించండి...అందరూ కలసి, మెలసి ఉండండి...అందరిలో కాక పోయినా.... కొందరిలో నైనా మార్పు వస్తుందని ఆశిద్దాం....

# రాష్ట్ర మంత్రి సి నారాయణను సన్మానించిన: ఎదుర్ల నాగేశ్వరరావు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ:-యర్రగుంట్ల గ్రామంబీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవరామ్ నివాసంలోపురపాలక శాఖ మంత్రి సి. నారాయణను యర్రగుంట్ల గ్రామ తెదేపా సీనియర్ నాయకులు ఎదుర్ల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి పట్టు శాలువతో సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భర్త భార్గవ్ రామ్ తో కలిసి పురపాలక పరిధిలోని మంత్రిపలువార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి నారాయణ మాట్లాడుతూ అపార అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడంతో ఎన్ని కష్టాలు ఉన్న ఓవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడి పెడుతున్నామన్నారు. పడకండ్లలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.25 లక్షలు మంజూరు చేయిస్తామన్నారు. ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పురపాలకను అభివృద్ధి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ పురపాలకను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

# బొందిమడుగుల గ్రామంలో స్వచ్ఛత హీ దివస్ కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నందు శనివారం రోజున గ్రామ సర్పంచ్ ఎండ చౌడప్ప ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ దివస్ పై ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలనపై మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతో గ్రామాలలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యంగా జీవించవచ్చని వారు తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి మరియు పొడి చెత్త డబ్బులను వినియోగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు,సచివాలయ ఉద్యోగులు,వీరేంద్ర,శ్రీనివాసులు, వెంకటేష్,ఈరన్న,రాముడు,రాజేష్ మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో దుష్పరిణామాలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుజాత ఆస్పత్రి సిబ్బంది, రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో దుష్పరిణామాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూస్ ప్లాస్టిక్కు నిషేధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

# మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛత హీ దివస్ కార్యక్రమం

**మద్దికేర:ఉదయం న్యూస్:**




మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారులు డాక్టర్ రాగిణి,డాక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత హీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని రాగిణి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన చేయాలని,ప్లాస్టిక్ ఆరోగ్యానికి హానికరమని,దినచర్య కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ను వినియోగించరాదని ప్లాస్టిక్ బదులు బట్టతో చేసిన సంచులు వాడాలని ప్లాస్టిక్ పర్యావరణానికి హానికరమైన తెలిపారు. అదేవిధంగా మనము నివసించే చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. అనంతరం ప్లాస్టిక్ నిర్మూలనపై ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు సూర్యనారాయణ, కృష్ణమ్మ హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

# సైదాపూర్ మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సైదాపూర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

సైదాపూర్ మండలంలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు,స్టీల్ బ్యాంక్, కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, ఇతర అధికారులు ముఖ్య నేతలుమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.10 సంవత్సరాల నుండి మీరు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు..పెళ్లి అయి పిల్లలు పుట్టిన ఎన్నిసార్లు అప్లికేషన్ పెట్టినా రాలేదు.కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పుడు ఈ మండలంలో 1301 రేషన్ కార్డులు ఇస్తున్నాం.. రేషన్ కార్డులు రాని వారు అప్లయ్ చేసుకోవాలి.పార్టీలకు అతీతంగా పేదలకు రేషన్ కార్డులు అందిస్తున్నాం1795 మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులో యాడ్ అయ్యాయి.మీ ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వంలో మంత్రి గా మీ పేరు నిలబెట్టేలా చేస్తున్నహుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్న.పెద్దలకే పరిమితం అయ్యే సన్న బియ్యం ప్రతి పేదవాడికి పంపిణీ చేస్తున్నాంమొన్ననే ఆర్టీసీ బస్సుల కిరయాలు మహిళా సంఘాలకు చెక్కులు అందించాం.కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు వెంట వెంటనే ఇస్తున్నాం18 మందికి ఈ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇస్తున్నాం. 16 లక్షల రూపాయల విలువైన 45 సీఎం ఆర్ ఎఫ్, చెక్కులు ఇస్తున్నాం ఇక్కడ మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తాం.మీకు అవసరమైన చికిత్స మా మనిషి దగ్గరుండి చికిత్స చేయిస్తారుమీరందరూ ఆరోగ్యంగా ఉండేలా మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ లో అవసరమైన చికిత్స చేస్తున్నాం.ఈ మండలంలో 35 సంఘాలు ఉన్నాయి. ఇప్పుడు ఆరు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ ఇస్తున్నాం.. అందులో 16 రకాల వస్తువులు ఉన్నాయి

దానిని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చేలా మీరు కృషి చేయాలి. స్టీల్ బ్యాంక్ వినియోగం పెంచాలి. మీ గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా స్టీల్ బ్యాంక్ వస్తువులు వాడాలిప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వస్తున్నాయికాలుష్యం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుంది.ఇందులో మూడు రకాల కిట్స్ ఉన్నాయి. 500,400,300 రకాల కిట్స్ ఉన్నాయి.ఈ మండలంలో ఉన్న కిట్స్ ద్వారా ఒకే సారి వాడితే 10500 మంది ఒకేసారి అన్నం తినవచ్చు..చాయ్ తాగవచ్చు.ఈ మండలంలో ప్రతి హోటల్ లో వంద గ్లాస్ లు చొప్పున ఇప్పటికే ఇచ్చాంహుస్నాబాద్ నియోజకవర్గంలో 340 హోటల్ లలో 100 చొప్పున గ్లాస్ లు ఇప్పటికే అందించాం.గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం

ఈ మండలంలో గత 10 సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు. ఒక్కటి కూడా నిర్మించలేదు ప్రజా పాలన ప్రభుత్వంలో ఈ మండలం మొదటి ఏడాది 585 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం... ఇప్పటికే 385 మంది ఇల్లు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు.మీకు డబ్బులు ఇబ్బంది ఐతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తారు.. 8 ట్రాక్టర్ ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం రాష్ట్రం మొత్తం 600 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం.

ఈ ఒక్క మండలంలోనే దాదాపు కోటి రూపాయలు వడ్డీలేని రుణాలు ఈరోజు మహిళలకు చెక్కులు ఇస్తున్నాంకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలు ప్రత్యేక పథకాలు తెస్తున్నాంఈ మండలంలో ఆరు విఓ భవనాలు మంజూరు చేశాం.

# మూడు రోజులు సెలవులు..

తెలంగాణ: తెలంగాణలోని విద్యార్థులకు, తల్లిదండ్రులు కీలక అలర్ట్.. రాష్ట్రంలో పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. అది కూడా రేపటి నుంచి అనగా జులై 19 శనివారం నుంచే ఈ సెలవులు అమల్లోక రానున్నాయి. జులై 19 నుంచి జులై 21 వరకు 3 రోజులు సెలవులు రాబోతున్నాయి. మరి వరుసగ సెలవులు ఎందుకు రానున్నాయి అంటే..

జులై 19 శనివారం సాధారణంగా చాలా స్కూళ్లకు హాఫ్ డే వర్కింగ్.. అలానే ఫస్ట్ క్లాస్ లోపు పిల్లలకు శనివారం నాడు సెలవు. ఆతర్వాత జులై 20 ఆదివారం అన్ని స్కూళ్లకు సెలవు. ఇక జులై 21 సోమవారం కూడా తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు. ఎందుకంటే బోనాల పండుగ నేపథ్యంలో.. సర్కార్ జులై 21న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణ లో బోనాల ఉత్సవాలు



జరుగుతున్నాయి. గత ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా గుర్తించింది. దీంతో ప్రతి ఏటా బోనాల సందర్భంగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నారు. అలానే ఈ ఏడాది జులై 21 సోమవారం నాడు బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించిది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2025 సెలవుల జాబితాలో బోనాను సెలవుగా ప్రకటించారు. ఈ లిస్ట్‌లో బోనాలు ఓ ఆప్షనల్ హాలీడే కాకుండా సాధారణ సెలవుగా ప్రకటించారు. అంటే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు (గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు) తప్పనిసరిగా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలోని విద్యాసంస్థలన్నింటికి జులై 21 సోమవారం సెలవు. రేపటి నుంచి అనగా శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు రావడం విద్యార్థులకు శుభవార్తే కానీ.. వారిని పట్టుకోవడం తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష అని చెప్పవచ్చు.

ఇదిలా ఉంటే జులై 23న కూడా తెలంగాణలోని విద్యాసంస్థలకు సెలవు అని వార్తలు వస్తున్నాయి. అందుకు కారణం.. జులై 23 బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. కారణం.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఉద్యమబాట పట్టాయి. ప్రభుత్వ బడుల్లో, జూనియర్ కాలేజీల్లో శిక్షణా లోపాలు, టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల కల్పన వంటి సమస్యల పరిష్కారం కోసం బంద్‌కు పిలుపునిచ్చారు. అలానే ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో జులై 23న కూడా విద్యాసంస్థలకు సెలవు ఉండే అవకాశం ఉందంటున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీకి అవార్డుల పంట..



హైదరాబాద్: స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీ సత్తా చాటింది! హైదరాబాద్ 6వ ర్యాంకుతో సత్తా చాటి, తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. తొమ్మిదేళ్లలో ఇదే అత్యుత్తమ ర్యాంకు. వ్యర్థాల రహిత నగరంగా సెవెన్ స్టార్ రేటింగ్ సొంతం చేసుకుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మినిస్టీరియల్ అవార్డును గెలుచుకుంది. అలానే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో గతంలో హైదరాబాధ్ ర్యాంక్ ఎంత.. ఈసారి ఏ నగరం ఫస్ట్ ర్యాంక్ సాధించింది వంటి వివరాలు తెలియాలంటే ఇది చదవాల్సిందే.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీ సత్తా చాటింది. గతంతో పోలిస్తే ఈసారి మెరుగైన ర్యాంక్ వచ్చింది. ఇక స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో హైదరాబాద్ , సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు కూడా అవార్డులు సాధించాయి. న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పాల్గొని అవార్డులు అందుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుల్లో హైదరాబాద్ ఆరో ర్యాంక్ సాధించింది. 10 లక్షల జనాభా ఉన్న నగరాల జాబితాలో జాతీయ స్థాయిలో హైదరాబాద్ 6వ ర్యాంక్ పొందింది. తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ప్రారంభించిన తొమ్మిదేళ్లలో.. హైదరాబాద్ ఇంత మెరుగైన ర్యాంకు సాధించడం ఇదే తొలిసారి. అలానే వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో కూడా నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ దక్కింది. ఇదే అంశంలో హైదరాబాద్‌కు గత సంవత్సరం 9వ ర్యాంకు, ఫైవ్ స్టార్ రేటింగ్ రాగా.. ఈ సారి మెరుగైన ర్యాంకు, స్టార్ హోదా రేటింగ్ దక్కాయి. జీహెచ్ఎంసీతో పాటుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కూడా అరుదైన ఘనత సాధించింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ మినిస్టీరియల్ అవార్డును సొంతం చేసుకుంది. దేశంలోని 62 కంటోన్మెంట్ బోర్డుల్లో ఈ అవార్డు పొందిన ఏకైక బోర్డు ఇదే. ఈ క్రమంలో బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డుల ప్రదానోత్సవం కోసం కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వమించింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ అవార్డులు అందజేశారు.

# 34 రైల్వే స్టేషన్లు ఏర్పాటు



తెలంగాణ: ఏ జిల్లాకు అయినా రైల్వే మార్గం ఉందంటే మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. దీంతో రవాణా సౌకర్యం మెరుగు పడటంతో పాటు.. ఆ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. తెలంగాణలోని హైదరాబాద్ లో మరో ప్రాజెక్ట్ ద్వారా 10 జిల్లాల రూపురేఖలు మారిపోనున్నాయి. ఈ జిల్లాల మీదుగా ఓటర్ రింగ్ రైల్ పరుగులు పెట్టనుంది. అంతే కాకుండా దాదాపు 34 రైల్వే స్టేషన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. మూడు ఎలైన్ మెంట్లతో ప్రతిపాదనలు కూడా పూర్తి చేశారు. సర్వే కూడా తుది దశకు చేరుకుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థను సమూలంగా మార్చగల ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు తుది సర్వే ( ఫైనల్ లొకేషన్ సర్వే ) విజయవం తంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టు రవాణా ఆధారిత అభివృద్ధికి ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుందని నిపుణులు భావిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు రాకపోకలు సాగించే ఆరు ప్రధాన రైలు మార్గాలతో ఈ రింగ్ రైలు అనుసంధానం కానుంది. దక్షిణ మధ్య రైల్వే మూడు రకాల అలైన్‌మెంట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వివిధ కోణాల నుంచి పరిశీలించి.. వాటిలో ఒక అలైన్‌మెంట్‌ను త్వరలో ఖరారు చేయనున్నారు.

### నగర ట్రాఫిక్ తగ్గింపు..

ఈ భారీ ప్రాజెక్టుతో హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లాల నుంచి నగరానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయి. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి కూడా రైలు కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న సుమారు ఎనిమిది నుంచి పది జిల్లాలకు నేరుగా ప్రయోజనం కలుగుతుంది. ఈ మార్గంలో కొత్తగా కనిష్ఠంగా 26.. గరిష్ఠంగా 34 రైల్వేస్టేషన్ల నిర్మాణం కూడా చేపట్టనున్నారు.

ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్రంలోని కీలకమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్తో పాటు ముంబై, వరంగల్, గుంటూరు వంటి ఆరు ప్రధాన రైలు కారిడార్లతో అనుసంధానం అవుతుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం గూడ్స్ రైళ్లను ప్రధానంగా మళ్లించడం. అనేక రాష్ట్రాల మీదుగా ప్రయాణించే ఈ సరుకు రవాణా రైళ్లు సికింద్రాబాద్ వరకు రాకుండా.. మధ్యలోనే రింగ్ రైలు మార్గం ద్వారా ఇతర రూట్లలోకి మళ్లించడానికి అవకాశం ఉంటుంది. తద్వారా సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి వంటి ప్రధాన స్టేషన్లపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది. ఇది అంతర్రాష్ట్ర.. దూరప్రాంత వాహనాలు హైదరాబాద్ నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి వెళ్లిపోతున్న మాదిరే, రైల్వే రవాణాలోనూ అదే ప్రయోజనాన్ని అందిస్తుంది.

### దేశంలోనే మొదటి ప్రాజెక్టు..

ఒక నగరం చుట్టూ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు చేపట్టనుండటం దేశంలోనే ఇది మొదటిసారి కావడం విశేషం. బెంగళూరు, చెన్నై, ముంబై వంటి ప్రధాన నగరాల్లో ముఖ్యమైన రైల్వేస్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు శివార్లలో రైల్వే టెర్మినళ్లను నిర్మించారు కానీ, రింగ్ రైలు ఎక్కడా లేదు. 2023లో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రకటించగా.. అదే ఏడాది సెప్టెంబర్‌లో ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చింది. ఆ సర్వే ప్రక్రియ ఇటీవల పూర్తయింది.

ఔటర్ రింగ్ రైలు అలైన్‌మెంట్లలో ఆప్షన్-1, 3లు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట జిల్లాల పరిధిలోకి వస్తున్నాయి. ఆప్షన్-2లో పై ఎనిమిది జిల్లాలతో పాటు జనగామ, కామారెడ్డి జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని, ఆర్థిక వృద్ధికి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య సమన్వయానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నారు.

# చర్లపల్లి టర్మినల్ నుంచి ప్రత్యేక రైళ్లు




చర్లపల్లి: శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి టెర్మినల్ నుంచి ప్రత్యేక రైళ్లను నడపనుంది. జూలై 25 నుంచి ఆగస్టు 15 వరకు 16 ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి చర్లపల్లికి, సోమవారం చర్లపల్లి నుంచి తిరుపతికి రైళ్లు నడుస్తాయి. వీటితో పాటు ఎర్నాకుళం-పాట్నా మధ్య కూడా ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు తెలిపారు. ఆ వివరాలు..

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు వేల మంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం కోసం తరలి వెళు తుంటారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి తిరుమల వెళ్లే రైళ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతుంటాయి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకుని రైల్వే శాఖ పలు ప్రాంతాల నుంచి తిరుమలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తుంటుంది. తాజాగా తిరుమల వెళ్లే భక్తుల కోసం రైల్వే శాక చర్లపల్లి టర్మినల్ నుంచి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తుంది.

ప్రయాణికుల డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే.. పలు రాష్ట్రాలలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 16 ప్రత్యేక వారాంతపు రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు గురువారం దీనికి సంబంధించి ప్రకటన చేశారు. దీనిలో భాగంగా ఈనెల అనగా జులై 25 నుంచి ఆగస్టు 15 వరకు 16 వారాంతపు రైళ్లను నడపడానికి రైల్వే శాఖ సంసిద్ధమవుతోంది. వీటిల్లో కొన్ని ప్రతి శుక్రవారం అందుబాటులో ఉండనుండగా.. మరి కొన్ని సోమ, ఆది వారాల నాడు అందుబాటులో ఉంటాయి.

తిరుపతి కి నడిపే ప్రత్యేక రైళ్ల విషయానికి వస్తే.. ఆగస్టు 3-24వరకు.. ప్రతి ఆదివారం తిరుపతి - చర్లపల్లి (907481) మధ్య మార్గంలో నాలుగు రైళ్లు అందుబాటులో ఉంటాయి. అలానే ఆగస్టు 4 -25వరకు.. ప్రతి సోమవారం చర్లపల్లి-తిరుపతి (07482) మార్గంలో ప్రత్యేక రైళ్లు నడుస్తాయని రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతితో పాటుగా.. ఎర్నాకుళం- పాట్నా(06085) మార్గంలో ప్రతి శుక్ర వారం నాలుగు రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలానే జులై 28నుంచి ఆగస్టు 18 వరకు ప్రతి సోమవారం పాట్నా-ఎర్నాకుళం (06086) మధ్యలో నాలుగు రైళ్లు నడుస్తాయని రైల్వే అధికారులు తెలిపారు.



## రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు

ఉదయం న్యూస్

రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులుదేశంలో కరోనా కేసులు మరోసారి పెరుగుతున్నాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 6,000ను దాటినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఎక్కువ కేసులు కేరళలో నమోదు కాగా, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీలో కూడా కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 50 మందికిపైగా కరోనా కారణంగా మృతి చెందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# ఓఆర్ఆర్ లోపల కల్లు దుకాణాలు క్లోజ్..!



హైదరాబాద్: కల్తీ కల్లు కలకలం రేపింది. కూకట్‌పల్లిలో పది మంది మృతి చెందడంతో రేవంత్ సర్కార్ కఠిన చర్యలకు ఉపక్రమించి ంది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కల్తీ కల్లు దుకాణాలను మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 454 కల్లు దుకాణాలను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కల్తీ కల్లు నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ వివరాలు..

కల్తీ కల్లు.. హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. కల్తీ కల్లు తాగి నగరంలోని కూకట్‌పల్లిలో 10 మంది చనిపోయారు. దీంతో రేవంత్ సర్కార్ కల్తీ కల్లు నివారణకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కల్తీ కల్లు దుకాణాలను ఎత్తి వేయాలని సర్కార్ భావిస్తోందని సమాచారం. ఈమేరకు ఎక్సైజ్ శాఖ నుంచి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు ఓఆర్ఆర్ లోపల మొత్తం ఎన్ని కల్లు దుకాణాలున్నాయి.. వీటిని బ్యాన్ చేస్తే కల్తీ కల్లు నివారణ అవుతుందా అనే అంశాలపై అధికారులతో చర్చించినట్లుగా సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

కల్తీ కల్లు నివారణ చర్యల్లో భాగంగా రేవంత్ సర్కార్.. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలతో పాటుగా.. రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, షాద్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ల పరిధిలోని కల్లు దుకాణాలను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో 10 మంది చనిపోవడ ంతో.. ప్రభుత్వం కల్తీ కల్లు నివారణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.

గతంలో ఇలానే కల్తీ కల్లు వల్ల ప్రాణాలు పోవడంతో.. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లోని కల్లు దుకాణాలను మూసి వేయించారు. 21 సంవత్సరాల క్రితం అనగా 2004లో ఈ సంఘటన జరిగింది. అయితే 2014 తెలంగాణ ఉమ్మడి ఏపీ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. మళ్లీ కల్లు దుకాణాలు తెరిచారు. ఓఆర్ఆర్ లోపల టాడీ కోఆపరేటివ్ సొసైటీలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మొత్తం 390 సంఘాల కింద 454 కల్లు దుకాణాలు ఉన్నాయని తాజాగా ఎక్సైజ్ శాఖ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. వీటిని పరిశీలించిన తర్వాత.. ఓఆర్ఆర్ లోపల ఉన్న కల్లు దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అలానే వీటితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ మినహా మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ల పరిధిలో ఉన్న టీఎఫ్‌టీ (టీ ఫర్ ట్రేడ్) లైసెన్స్‌లు కూడా రద్దు అయ్యేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని కల్లు దుకాణాలను కూడా మూసి వేస్తారని సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలవడే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి!!

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు.
పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలను సందర్శించాలి.
డాక్టర్ బి. అనురాధ.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఎన్నికల విధులు విధానాలు ఎన్ఫోర్స్మెంట్ వర్క్, పటిష్టమైన బందోబస్తు, క్రిటికల్, నార్మల్, పోలింగ్ కేంద్రాలు తదితర వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజల్లో నమ్మకాన్ని ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలి.ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలి. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సి ఉంటుందని.ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరిగేటట్లు హింసాత్మక సంఘటనలు జరగకుండా చూడాల్సిన అనితర బాధ్యత పోలీసు శాఖ పై ఉంటుందని,జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు.పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు,

# నాణ్యతగా పనులు చేపట్టాలి . జనసేన పార్టీ బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ బసవి రమేష్.

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బసవి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ కాశినాయన మండలంలోని ఉప్పులురు పిట్టికుంట రెండు ఊర్లకు మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు నాసిరకంగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు నాశిరకం ఇసుక నాసిరకం కంకర నాసిరకం కడ్డీలు ప్రతి ఒక్కటి ఏది కూడా నాణ్యత లేకుండా వాడటం ఏమిటని జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు ఉద్దేశం కాంట్రాక్టర్ నీరు కారుస్తున్నారని మా పార్టీ ముఖ్య లక్ష్యం నాణ్యమైన పనులు చేయాలని ప్రజలకు పది కాలాలపాటు బ్రిడ్జి నిలబడాలని బ్రిడ్జి అనుమతి ఇవ్వడం జరిగింది దీనికి వ్యతిరేకంగా కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డి చేస్తున్నాడని ఇలానే చేస్తే ఒక్క రూపాయి బిల్లు కూడా రాకుండా అడ్డుకుంటామని ఇప్పటికైనా నాణ్యమైన పనిని చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన తెలిపారు




దీనిపై ఒక పత్రిక విలేకరి %AE% నారాయణరెడ్డికి ఫోన్ చేసి జనసేన ఇంచార్జ్ రమేష్ గారు వచ్చారు కదా అని ఏఈ గారిని అడగగా వాళ్లు లెక్క కోసం వచ్చారులే వాళ్లతో ఏమైతది అని చెప్పడం జరిగింది దానిని విలేకరుల సమావేశంలో అడగగా ఏఈకి ఫోన్ చేసి అడిగాడు ఏఈ ని సమాధానం అడుగుతే మాట దాటవేస్తున్నాడు దానికి సమాధానం చెప్పడం లేదు దీనిపై సమగ్ర విచారణ జరిపించి నాణ్యమైన పనులు జరిపే అంతవరకు దీనిపై పోరాటం కొనసాగిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు పుల్లూరు ఖలీల్ భాషా, పోరుమామిళ్ల మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, తమ్మిశెట్టి రమణయ్య, శ్రీకాంత్, జమాలయ్యా, పవన్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రమోషన్లు వేరే లెవల్..

పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. మేకర్స్ ఓ వైపు ప్రమోషన్ల జోరు పెంచగా.. మరోవైపు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచార చిత్రాలపై వివాదం రేగింది. బుర్జ్ ఖలీఫా, విమానాలు, బస్సులు, పాల ప్యాకెట్లపై హరిహర వీరమల్లు ఫోటోలు ముద్రించినట్లుగా ఫేక్ పోస్టర్లు క్రియేట్ చేసి వైరల్ చేస్తున్నారు. ఇదంతా పవన్ కళ్యాణ్ ఫ్యాన్సే చేస్తున్నారని కొందరు అంటుండగా.. తమకంత ఖర్మ పట్టలేదని వారు కౌంటర్ ఇస్తున్నారు.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రెండేళ్ల తర్వాత థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమయ్యారు. 2023లో 'బ్రో' తర్వాత ఆయన్నుంచి వస్తున్న ' హరిహర వీరమల్లు 'పై భారీ అంచనాలున్నాయి. సుమారు ఐదేళ్లుగా సెట్స్ మీదున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈ నెల 24న రిలీజ్‌కి సిద్ధమవుతోంది. పవన్ కళ్యాణ్ కెరీర్లోనే తొలి పాన్ ఇండియా సినిమా కావడం, పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా కనిపించనుండటంతో 'హరిహర వీరమల్లు'పై భారీ అంచనాలున్నాయి. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏఎం రత్నం భారీ బడ్జెట్‌తో నిర్మించారు. బాబీ




డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి సంగీతం అందించారు.

రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'హరిహర వీరమల్లు' ప్రమోషన్లు జోరందుకున్నాయి. ప్రొడ్యూసర్ ఏఎం రత్నం, హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై హైప్ పెంచేస్తున్నారు. కెరీర్లో వంద సినిమాలు చేసినా.. పవన్ కళ్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా సమానమేనని నిధి అగర్వాల్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇక 21వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఏపీ, తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రులు కందుల దుర్గేష్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

అసలు విషయానికొస్తే సోషల్‌మీడియాలో 'హరిహర వీరమల్లు'కి సంబంధించి ప్రచార చిత్రాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎయిరిండియా, ఇండిగో విమానాల మీద, బస్సుల మీద, దుబాయిలోని బుర్జ్ ఖలీఫా మీద, విజయ పాల ప్యాకెట్ల మీద... ఇలా ఎక్కడ చూసినా 'హరిహర వీరమల్లు' ప్రచార చిత్రాలే కనిపిస్తున్నాయి. సోషల్‌మీడియాలో ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు ప్రమోషన్ల కోసం ఇంత ఖర్చు పెడుతున్నారా? అని ఆశ్చర్యపోతున్నారు. అయితే పరిశీలనగా చూస్తే ఆ ఫోటోలు ఒరిజినల్‌లా కనిపించడం లేదు. మార్ఫింగ్ చేసి పోస్ట్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదంతా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పనేనని కొందరు విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి ఫేక్ బతుకు ఎందుకంటూ మండిపడుతున్నారు.

అయితే పీకే ఫ్యాన్స్ మాత్రం తమకు అలాంటి బుద్ధులు లేవని.. పవన్ కళ్యాణ్ మీద కోపంతో కొందరు కావాలని మార్ఫింగ్ చేసి పోస్టులు చేస్తున్నారని అంటున్నారు.

ఓ వైపు 'హరిహర వీరమల్లు' ప్రచారం చిత్రాలపై ఇలాంటి రాద్ధాంతం జరుగుతుండగా అసలు సినిమాపై బజ్ క్రియేట్ కావడం లేదని అంటున్నారు. సినిమా రిలీజ్‌కి ఇంకా వారం రోజులే టైమ్ ఉందని, పవన్ కళ్యాణ్ సినిమా వస్తోందన్న ఊపే ఎవరిలనూ కనిపించడం లేదంటున్నారు. ఈ ఏడు రోజుల్లో ప్రమోషన్ల జోరు పెంచకపోతే ఎఫెక్ట్ గట్టిగా పడటం ఖాయమని హెచ్చరిస్తున్నారు.





# స్టోరీ లైన్ చెప్పేసిన డైరెక్టర్ వశిష్ట

మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం ' విశ్వంభర '. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న సోషియో ఫాంటసీ సినిమా ఇది. ఇందులో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎప్పుడో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం వల్ల వాయిదా పడుతూ వస్తోంది. తెలుగు తెరపై మునుపెన్నడూ చూడని లోకాలని ఇందులో పరిచయం చేయనుండటంతో గ్రాఫిక్స్ వర్క్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. ఇటీవల డైరెక్టర్ వశిష్ఠ.. ఈ సినిమా విశేషాలను షేర్ చేసుకుంటూ అంచనాలను పెంచేస్తున్నాడు. తాజాగా స్టోరీ లైన్ చెప్పేయడంతో మెగా ఫ్యాన్స్ ఊగిపోతున్నారు. మెగాస్టార్ నుంచి ఇది కదా మేం కోరుకుంటోంది అంటూ వశిష్ఠ కామెంట్స్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.

తల లోకం, వితల లోకం, సుతల లోకం(మహాబలి చక్రవర్తి నివసించే స్థలం), తలాతల లోకం, మహాతల లోకం, రసాతల లోకం, పాతాళ లోకం (నాగులు నివసించే లోకం) లను అధో లోకాలు అంటారు. అయితే 'విశ్వంభర' అనేది 14 లోకాలకు పైనున్న మరో లోకమట. ఆ లోకానికి చెందిన కథానాయిక (త్రిష)ని దక్కించుకునేందుకు హీరో ఎలాంటి సాహసాలు చేశాడు, 'విశ్వంభర' లోకానికి వెళ్లి ఆమెని ఎలా తీసుకొచ్చాడు? అన్నదే కథాంశమట. వశిష్ఠ చెప్పిన స్టోరీ లైన్ విని మెగా ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. ఈ కథ 'జగదేక వీరుడు అతిలోక సుందరి'కి మించి ఉందని.. చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్ పడటం ఖాయమని డిసైడ్ అయిపోతున్నారు.'విశ్వంభర' సినిమా ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడటంతో మెగా ఫ్యాన్స్ డైరెక్టర్ వశిష్ఠపై కోపంగా ఉన్నారు. అయితే ఇటీవల ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'విజువల్ ఎఫెక్ట్స్ వల్లే సినిమా ఆలస్యం అవుతోందని క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో దాదాపు 4676 వీఎఫ్ఎక్స్ షాట్‌లు ఉన్నాయని, ఇండియన్ సినిమాల్లో ఇంత భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్ వర్క్ జరగడం ఇదే మొదటిసారని తెలిపారు. ప్రపంచస్థాయి కంపెనీలు ఇందుకోసం పనిచేస్తున్నాయని, ప్రేక్షకులకు ఓ అద్భుతమైన అనుభూతిని అందించేందుకు తామందరం ఎంతో కష్టపడుతున్నామని తెలిపారు. 'విశ్వంభర' కోసం 13 విభిన్నమైన సెట్లు వేశాయని, ప్రతి సెట్‌కి కథలో చాలా ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.

# డిసెంబర్‌లోనూ కష్టమేనా?

ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా డిసెంబర్‌లో విడుదల కష్టమేనని తెలుస్తోంది. ఐటెమ్ సాంగ్ మినహా షూటింగ్ పూర్తయినప్పటికీ, భారీగా వీఎఫ్ఎక్స్ ఉన్న సినిమా కావడంతో గ్రాఫిక్స్ వర్క్ ఆలస్యమవుతోంది. క్వాలిటీ విషయంలో రాజీపడబోమని మేకర్స్ చెబుతున్నారు. డిసెంబర్ విడుదల సాధ్యం కాకపోతే సంక్రాంతి రిలీజ్‌కు యోచిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే చిరంజీవి, ఎన్టీఆర్ సినిమాలు సంక్రాంతి బరిలో ఉండడంతో పోటీ తీవ్రమవుతుందనే టాక్.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్లో తెరకెక్కుతోన్న చిత్రం ' ది రాజా సాబ్ '. 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' సంస్థపై నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హారర్ రొమాంటిక్ జోనర్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల రిలీజైన టీజర్‌కి మంచి స్పందన రావడంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే మొన్న ఏప్రిల్ నెలలో ఈ మూవీ విడుదలయ్యేది. కానీ షూటింగ్ పూర్తికాకపోవడంతో పాటు వీఎఫ్ఎక్స్ విషయంలో యూనిట్ అసంతృప్తిగా ఉండటంతో వెనక్కి వెళ్లిపోయింది. చివరికి ఈ ఏడాది డిసెంబర్ ఐదో తేదీన ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ గత నెలలో అధికారికంగా ప్రకటించారు. గతేడాది అదే రోజు 'పుష్ప 2' రిలీజై బ్లాక్‌బస్టర్ కావడంతో ప్రభాస్‌కి కూడా ఆ సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని ఫ్యాన్స్ ఖుషీ అయిపోయారు.

అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం... 'ది రాజా సాబ్' డిసెంబర్‌లో రావడం కూడా కష్టమేనట. ఐటెమ్ సాంగ్ మినహా షూటింగ్ అంతా పూర్తయిందని యూనిట్ చెబుతోంది. ఐటెమ్ సాంగ్‌లో ప్రభాస్‌కి జోడీగా అనేక మంది హీరోయిన్లు పేర్లు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కరీనా కపూర్, మిల్కీ బ్యూటీ తమన్నా తదితర పేర్లు వినిపించినా దీనిపై యూనిట్ క్లారిటీ ఇవ్వడం లేదు. హారర్ జోన్ మూవీ కావడంతో ఇందులో వీఎఫ్ఎక్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంటుంది. అందువల్ల ఆ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ కాకూడదని మేకర్స్ పట్టుదలగా ఉన్నారు. అందువల్ల కాస్త ఆలస్యమైనా క్వాలిటీ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చెబుతున్నారు. అందువల్లే ఈ మూవీ కాస్త వెనక్కి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ డిసెంబర్‌లో రిలీజ్ కష్టమైతే సంక్రాంతిపై కర్చీఫ్ వేయనున్నారట.

తెలుగు సినీ ఇండస్ట్రీలో సంక్రాంతికి ఉండే క్రేజే వేరు. తెలుగు వారికి అతిపెద్ద పండగైన సంక్రాంతిని సినిమాల పండగ అని కూడా పిలుస్తారు. అందుకే సంక్రాంతికి సినిమా రిలీజ్ చేసేందుకు హీరోలతో పాటు దర్శక నిర్మాతలు ఉవ్విళ్లూరుతుంటారు. వచ్చే సంక్రాంతికి ఇప్పటికే చిరంజీవి-అనిల్ రావిపూడి మూవీ కర్చీఫ్ వేసుకుని కూర్చుంది. ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ సినిమా కూడా ఆ టైమ్‌కే రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇంకా కొన్ని సినిమాలు కూడా సంక్రాంతిపై కన్నేశాయి. ఈ నేపథ్యంలో 'ది రాజా సాబ్' కూడా అప్పుడే వస్తే పోటీ మరింత తీవ్రం కానుంది. దీనిపై 'ది రాజా సాబ్' నిర్మాతలు క్లారిటీ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.





# 700 మంది స్టంట్ మాస్టర్లకు ఇన్స్యూరెన్స్

సినిమాల్లో స్టంట్ల వెనుక ఉండే అసలైన హీరోలైన ఫైట్ మాస్టర్ల కోసం బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 650-700 మంది స్టంట్ మాస్టర్లకు వ్యక్తిగత ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పించారు. ఆరోగ్య సమస్యలకు రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తూ మరణం సంభవించినా రూ.20-25 లక్షల భద్రత కల్పించేలా పాలసీలు తీసుకున్నారు. కోలీవుడ్‌లో స్టంట్ ప్రమాదంలో రాజ్ అనే ఫైటర్ మృతి చెందిన ఘటన ఈ నిర్ణయానికి కారణమైంది.

సినిమాల్లో ఫైటింగ్ సీన్లు ఇష్టపడని వారు ఎవరూ ఉండకపోవచ్చు. ఆ సీన్స్‌లో హీరోలు విలన్ గ్యాంగులను చితక్కొడుతుంటే ఫ్యాన్స్ ఈలలు కేకలతో థియేటర్లలో సందడి చేస్తుంటారు. అలాగే ఛేజింగ్ సీన్లు, జంపింగ్ సీన్లు చూస్తూ తమ హీరోలకు ఎవరూ సాటిరారంటూ కాలర్ ఎగరేస్తుంటారు. అయితే నిజంగా ఈ ప్రశంసలన్నీ దక్కాల్సింది హీరోలకు కాదు తెరవెనుక ఉండి ఇదంతా చేసే ఫైట్ ఆర్టిస్టులకి. ఎంతో రిస్క్‌తో కూడుకున్న ప్రొఫెషన్ అయినా కూడా వారు ప్రాణాలను సైతం లెక్కచేయక ఈ రిస్కీ ఫైట్లు చేస్తుంటారు. ఇటీవల కోలీవుడ్ లో కారు బోల్తా కొట్టే స్టంట్‌లో రాజ్ అనే స్టంట్ మాస్టర్ ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన అందరినీ కలిచివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఫైట్ మాస్టర్ జీవితాలను కళ్లకు కట్టింది. దీనిపై కోలీవుడ్ హీరో విశాల్ వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

తన కెరీర్‌లో ఎన్నో ప్రమాదకరమైన స్టంట్లు స్వయంగా చేసి చూపించిన అక్షయ్‌కుమార్ కోలీవుడ్‌లో జరిగిన దుర్ఘటనతో చలించిపోయారు. ఈ విషయం తెలిసిన వెంటనే తన టీమ్‌ని అప్రమత్తం చేసి 650 నుంచి 700 మంది స్టంట్ మాస్టర్స్‌కు హెల్త్ అండ్ యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ అందించారు. అక్షయ్ చేసిన ఈ మంచి పనిపై సినీ పరిశ్రమ వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కోట్ల రూపాయల్లో రెమ్యునరేషన్ తీసుకునే హీరోలు కింది స్థాయి వాళ్ల గురించి ఆలోచించి ఇలాంటి మంచి పనులు చేయాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

హీరో ఆర్య , ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ దర్శకత్వంలో నీలం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'వెట్టువం' చిత్ర షూటింగ్‌లో భాగంగా కారు బోల్తా కొట్టే స్టంట్‌లో పాల్గొంటూ స్టంట్ మాస్టర్ మోహన్‌రాజ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన కు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐ టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా ఇలాంటి రిస్కీ షాట్స్ ఎందుకు చేయిస్తున్నారని నిలదీశారు. ఈ ఘటనపై కీజాయూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# నిర్మాణ సంస్థపై జయం రవి పిటిషన్

తన కాల్‌షీట్లు వృథా అయినందుకు రూ.9 కోట్లు నష్టపరిహారం ఇవ్వాలంటూ కోర్టును ఆశ్రయించారు నటుడు జయం రవి. కోవైకి చెందిన బాబీ టచ్ గోల్డ్ యూనివర్స్ అనే సంస్థతో రెండు సినిమాల కోసం అగ్రిమెంట్ చేసుకున్న రవి, షూటింగ్ లేట్ కావడంతో అదనపు డేట్స్ ఇచ్చారు. దాని కోసం ఎక్కువ రెమ్యునరేషన్ అడగగా వారు అంగీకరించలేదు. 80 రోజుల కాల్‌షీట్లు వృథా కావడంతో ఇతర సినిమాల్లో నటించే అవకాశం కోల్పోయానని, ఆర్థికంగా నష్టపోయానని రవి హైకోర్టులో పిటిషన్ వేశారు. నిర్మాణ సంస్థ తనకు నష్టపరిహారంగా రూ.9 కోట్లు చెల్లించేలా ఆదేశించాలని కోరారు.



తమిళ నటుడు జయం రవి మరోసారి వార్తల్లోకెక్కారు. తన భార్య ఆర్తితో విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడం, ఆర్తి, ఆమె తల్లి ఆయనపై సంచలన ఆరోపణలు చేయడంతో కొన్నాళ్లుగా ఈ వ్యవహారం మీడియా సర్కిళ్లల్లో హాట్‌టాపిక్‌గా మారింది. గాయని కెనీషాతో రవి స్నేహపూర్వంగా ఉంటున్నారని, ఆమెతో రిలేషన్ వల్లే భార్యకు విడాకులు ఇస్తున్నారన్న ప్రచారమూ జరిగింది. విడాకులు కోరుతున్న తన భర్త జయం రవి నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి పిటిషన్ దాఖలు చేయడం సంచలనంగా మారింది. ఈ వివాదాన్ని పక్కన పెడితే తాజాగా జయం రవి ఓ నిర్మాణ సంస్థపై మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఒప్పందం ప్రకారం నిర్ణీత సమయంలో షూటింగ్ పూర్తి చేయకుండా తన డేట్స్ వృథా చేసినందుకు రూ.9కోట్ల పరిహారం చెల్లించేలా నిర్మాణ సంస్థని ఆదేశించాలని పిటిషన్లో పేర్కొన్నారు. దీంతో ఈ వివాదం కోలీవుడ్‌లో చర్చకు దారితీసింది.

రవి పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. కోవైకి చెందిన బాబీ టచ్ గోల్డ్ యూనివర్స్ అనే సంస్థ తనతో రెండు సినిమాలు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకుంది. అయితే అగ్రిమెంట్‌లో పేర్కొన్నట్లుగా షూటింగ్ సకాలంలో పూర్తికాలేదు. దీంతో ఆయన మరికొన్ని డేట్స్ ఇవ్వాల్సి వచ్చింది. దీంతో ఆయన నటించాల్సిన వేరే సినిమాలు డిస్టర్బ్ అయ్యాయి. అదనపు డేట్స్ ఇచ్చినందుకు ఎక్కువ రెమ్యునరేషన్ అడగ్గా వాళ్లు ఇవ్వలేమని చెప్పేశారు. దీంతో జయం రవి తన లీగల్ టీమ్‌తో హైకోర్టును ఆశ్రయించారు. అగ్రిమెంట్ ప్రకారం సినిమాలను సకాలంలో పూర్తి చేయకపోవడంతో తనకు 80 రోజుల కాల్‌షీట్స్ వృథా అయ్యాయని, అందువల్ల మరో సినిమా షూటింగులో పాల్గొనలేకపోయానని తెలిపారు. ఈ పరిస్థితి వల్ల తనకు మరికొన్ని సినిమాలు కూడా మిస్ అయ్యాయని, అందువల్ల తాను ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నానని తెలిపారు. అందువల్ల ఆ నిర్మాణ సంస్థ నుంచి తనకు రూ.9 కోట్లు చెల్లించేలా ఆదేశాలివ్వాలంటూ జయం రవి కోర్టును కోరారు. అయితే ఈ వివాదంలో నిర్మాణ సంస్థ వాదన మరోలా ఉంది. తమ మధ్య ఒప్పందాన్ని జయం రవి ఉల్లంఘించి మరో సినిమాలో నటించారని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అనర్హమైనదని సీనియర్ న్యాయవాది పీఎస్ రామన్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ కేసును ఈ నెల 23కి వాయిదా వేశారు.

# రామ్ రాసిన సాంగ్ విన్నారా!

రామ్ పోతినేని హీరోగా పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రం తెరకెక్కుతోంది. భాగ్యశ్రీ హీరోయిన్ గా, ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా రామ్ రచయితగా పరిచయం అవుతున్నారు. ఇటీవల 'నువ్వుంటే చాలే' అనే మొదటి పాటను విడుదల చేశారు, దీనికి రామ్ సాహిత్యం అందించారు. అనిరుధ్ ఆలపించిన ఈ పాట సంగీత ప్రియులను ఆకట్టుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

టాలీవుడ్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్నారు. కన్నడ నటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన లీడ్ కాస్ట్ క్యారక్టర్ పోస్టర్లు ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. తాజాగా 'నువ్వుంటే చాలే' అనే ఫస్ట్ సింగిల్ ను లాంచ్ చేసారు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాతో రామ్ తనలోని రైటర్‌ని పరిచయం చేశారు. 'నువ్వుంటే చాలే' పాటకు స్వయంగా సాహిత్యం అందించారు. వివేక్ మెర్విన్ ట్యూన్ కంపోజ్ చేయగా.. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఈ పాట పాడారు. "ఒక చూపుతో నాలోన పుట్టిందే.. ఏదో వింతగా గుండెలో చేరిందే.. నువ్వెవ్వరో నాలో అని అడిగానే.. తానేగా ప్రేమనే తెలిపిందే" అంటూ సాగిన ఈ ప్రేమ గీతం సంగీత ప్రియులను ఆకరిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,